సోమవారం 10-6-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 360, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com



## ముగిసిన అక్షర యోధుడి అంత్యక్రియలు

వివరాలు 3లో



## ఆరుగురు మాజీ సీఎంలు.. ఇప్పుడు కేంద్రమంత్రులు

వివరాలు 3లో




## ఐఏఎస్ అధికారికి ఇన్ని సౌకర్యాలు

వివరాలు 4లో



# మూడోసారి ప్రధానిగా మోడీ

- ప్రమాణస్వీకారం చేయించిన రాష్ట్రపతి
- దేశంలో రెండో నేతగా మోడీ రికార్డు
- 72 మంది మంత్రులు ప్రమాణస్వీకారం

**ముందడుగు జాతీయం:**

భారతదేశ ప్రధానమంత్రిగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆదివారం మోడీతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణం చేయించారు. దీంతో మోడీ వరుసగా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో నేతగా రికార్డు సృష్టించారు. అంతకుముందు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మూడుసార్లు ప్రధానిగా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. మోడీ ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రపతి భవన్ చుట్టూ మూడంచెల భద్రత మిగతా 2లో

### 72 మంత్రులు ప్రమాణస్వీకారం

మోదీ మంత్రి వర్గంలో 72 మంది మంత్రులు ఉన్నారు. ఇందులో 30 మంది కేబినేట్ మంత్రులు, 5 మంది సహాయ మంత్రులు (స్వతంత్ర హోదా), 36 మంది సహాయ మంత్రి పదవులు దక్కాయి. కేబినేట్‌లో 27 మంది ఓబీసీలు, ఎస్సీ 10, ఎస్టీ 5, మైనార్టీలు 5, ఎన్డీఏ మిత్ర పక్షాలకు 11 మంత్రి పదవులు దక్కాయి. ఇందులో 43 మందికి మూడుసార్లు మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండడం విశేషం.

## నీట్ అవకతవకలపై గళమెత్తుతా

- పేపర్ లీకేజీలు లేకుండా చట్టం తేవాలి
- మోడీ ప్రమాణస్వీకారం వేళ రాహుల్ వ్యాఖ్యలు




**ముందడుగు జాతీయం:**

నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం వేళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధిక సీట్లను కైవసం చేసుకుంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. రాష్ట్రపతి భవన్ లో మోడీ భారత ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతోపాటు పలువురు ఎంపీలు కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అప్పుడే కేంద్రప్రభుత్వంపై రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ - యూజీ పరీక్ష మిగతా 2లో

## జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కసరత్తు

- ఆగస్ట్ ద్వితీయార్థంలోగా నిర్వహించాలని ఆలోచన
- ఎన్నికల చిహ్నాల కోసం ఈసీ దరఖాస్తుల ఆహ్వానం



**ముందడుగు జాతీయం:**

కేంద్ర ఎన్నికల కమిషన్ జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై ఈ నెలలో ప్రకటన చేయవచ్చని భావిస్తున్నారు. కశ్మీర్‌లో సానుకూల వాతావరణం నెలకొన్న నేపథ్యంలో మిగతా 2లో

## ఉచిత విద్య, వైద్యం మాత్రం ఇవ్వరు



సమాజంలో ఒక కుటుంబం చిన్నాభిన్నమయ్యేది విద్య, వైద్యం తోనే.. ఎన్నికల గెలుపుకోసం నేరవేరని ఎన్నో హామీలు ఇచ్చే నాయకులు, నిజంగా ప్రజలంటే ఒక్క శాతం ప్రేమ ఉంటే నాణ్యత గల ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించవచ్చు కదా. ఉన్నంతలో ఉంటూ ఆనందంగా ఉండే ఒక కుటుంబాన్ని క్షణం లోనే కార్పోరేట్ వైద్యం సర్వనాశనం చేస్తోంది. రెక్కలు ముక్కలు చేసుకున్న పిల్లల పాఠశాలల, కళాశాలల ఫీజులు కట్టలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు ఈ రెండు విషయాలపై ఎందుకు దృష్టి సారించట్లేదు.. ఈ రెండు ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రావడం లేదో తెలియదు.

- రాజేంద్ర పల్నాటి, పౌండర్, యూత్ ఫర్ యాంటీకరప్షన్



## నలుగురి కోసం 274 ప్రాణాలు పోయాయి

- గాజాలో కొనసాగుతున్న ఉద్ధృత పోరు
- బాధితుల హాహాకారాలతో నిండిపోయిన ఆసుపత్రి

వివరాలు 2లో

ముందడుగు
సోమవారం, 10-6-2024, హైదరాబాద్

# మూడోస్సారీ ప్రధానిగా మోడీ

మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేశారు.

### దేశ, విదేశాల ప్రముఖుల హాజరు..

రాష్ట్రపతి భవన్‌లో దేశ ప్రధానిగా మోదీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. దీంతో రాష్ట్రపతి భవన్ కిక్కిరిసిపోయింది. ఈ వేడుకలకు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతోపాటు శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్, షేరింగ్ టోబ్గె నేతలు హాజరయ్యారు. అదే విధంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతోపాటు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాజకీయ, సినీ, వ్యాపారస్తులు తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాల నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినత పవన్ కల్యాణ్, కిషన్ రెడ్డి, బండి సంజయ్.. జేడీయూ అధినేత నితీశ్ కుమార్, సుప్రీంకోర్టు సీజే జస్టిస్ డీవై చంద్రచూడ్, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, సినీనటులు షారుక్ ఖాన్, రజినీకాంత్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చినజీయర్ స్వామి హాజరయ్యారు. వీళ్లతోపాటు 8వేలమంది ప్రత్యేక అతిథులు హాజరయ్యారు.



### కేంద్ర మంత్రుల ప్రమాణ స్వీకారం..

కేంద్ర మంత్రులుగా అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, పీయూష్ గోయల్, నిర్మలా సీతారామన్, జైశంకర్, మనోహర్ లాల్ ఖట్టర్, కుమార స్వామి, ధర్మేంద్ర ప్రధాన్, జితన్ రామ్ మాంజీ, లాలన్ సింగ్, శర్బనందా సోనోవాల్, వీరేంద్ర కుమార్, రామ్మోహన్ నాయుడు, ప్రహ్లాద్ జోషి, జుయల్ ఓరమ్, గిరిరాజ్ సింగ్, అశ్వినీ వైష్ణవ్, జ్యోతిరాదిత్య సింధియా, భూపేంద్ర యాదవ్, గజేంద్రసింగ్ షెకావత్, అన్నపూర్ణాదేవి, కిరణ్ రిజిజు, హర్దీప్ సింగ్, మన్ సుఖ్ మాండవియా, కిషన్ రెడ్డి, చిరాగ్ పాసవాన్, సీఆర్ పాటిల్, జితేంద్ర సింగ్, అర్జున్ రామ్ మేఘవాల్, ప్రతాప్ రావ్ గణపత్ రావు జాదవ్, జయంత్ చౌదరి, జితిన్ ప్రసాద్, శ్రీపాద్ యశో నాయక్, పంకజ్ చౌదరి, క్రిషన్ పాల్, రాందాస్ అఠవలే, రామ్ నాథ్ ఠాకూర్, నిత్యానంద్ రాయ్, అనుప్రియా పటేల్, సోమన్న, పెమ్మసాని చంద్రశేఖర్, ఎస్పీ సింగ్ బఘేల్, శోభా కరంద్లాజే, కీర్తి వర్ధన్ సింగ్, బీఎల్ వర్మ, శాంతను ఠాకూర్, సురేశ్ గోపి, ఎల్ మురుగన్, అజయ్ తంప్టా, బండి సంజయ్, కమలేశ్ పాసవాన్, భగీరథ్ చౌదరి ప్రమాణ స్వీకారం చేశారు.

# నీట్ అవకతవకలపై గళమెత్తుతా

మొదటిపేజీ తరువాయి

2024లో అవకతవకలు జరిగాయంటూ ఆయన ఆరోపించారు. విద్యార్థుల తరపున ఈ అంశంపై పార్లమెంటులో గళమెత్తుతామన్నారు. నీట్ పరీక్షల్లో లోపాల కారణంగా సుమారు 67 మందికి ప్రథమ ర్యాంక్ రావడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. మోడీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయకముందే నీట్ పరీక్షల కారణంగా 24 లక్షల మంది విద్యార్థులు, వారి కుటుంబాలను నాశనం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఒకే పరీక్షా కేంద్రంలోని ఆరుగురు విద్యార్థులు గరిష్ఠ మార్కులతో పరీక్షలో ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారు. చాలా మంది విద్యార్థులకు టెక్నికల్ గా సాధ్యం కాని విధంగా మార్కులు ఎలా వచ్చాయి. అదెలా సాధ్యమవుతుంది. అయినా కూడా నీట్ పరీక్ష లీక్ అయ్యిందని కేంద్రం ఒప్పుకోవడంలేదు. పేపర్ లీకేజీని ఎదుర్కోవడానికి కాంగ్రెస్ బలమైన ప్రణాళికను రూపొందించింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా పేపర్ లీకేజీలు కాకుండా ఉండేవిధంగా చట్టం తెస్తే పేపర్ లీకేజీల సమస్య మరోసారి పునరావృతం కాదు. లోక్ సభలో ఈ అంశాన్ని లేవనెత్తుతా. ఈరోజు నేను దేశంలోని విద్యార్థులందరికీ పార్లమెంటులో మీ వాయిస్ గా మారుతాను. మీ భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను గట్టిగా లేవనెత్తుతానంటూ హామీ ఇస్తున్నాను' అంటూ రాహుల్ గాంధీ అందులో పేర్కొన్నారు.

# నలుగురి కోసం 274 ప్రాణాలు పోయాయి

ముందడుగు జాతీయం:

గాజాలోని రెండు వేర్వేరు ప్రదేశాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి నలుగురు బందీలను కాపాడినట్లు ఇజ్రాయెల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రయత్నంలో టెల్అవీవ్ దళాలు జరిపిన దాడుల్లో స్థానికంగా భారీ ప్రాణనష్టం జరిగినట్లు తెలుస్తోంది. దాదాపు 274 మంది పాలస్తీనీయన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. మరో 700 మంది గాయపడ్డారని పేర్కొంది. బాధితుల హాహాకారాలతో అల్అఖ్సా ఆసుపత్రి నిండిపోయినట్లు ఓ స్వచ్ఛంద సంస్థ తెలిపింది. బందీలను రక్షించే సమయంలో బలగాలపై భారీఎత్తున దాడులు జరిగాయని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ తెలిపారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌లో ఓ అధికారి మృతి చెందినట్లు చెప్పారు. ''నుసిరత్‌లోని రెండు వేర్వేరు అపార్ట్‌మెంట్‌లలో బందీలను ఉంచారు.

వాటి మధ్య దాదాపు 200 మీటర్ల దూరం ఉంది. రెండు భవంతుల్లోకి మా బలగాలు ఒకే సమయంలో ప్రవేశించాయి. అయితే.. వారిపై పెద్దఎత్తున దాడులు జరిగాయి. పరిసరాల నుంచి రాకెట్ గ్రనేడ్‌లు ప్రయోగించారు. దీంతో బలగాలను, బందీలను రక్షించేందుకు ప్రతిచర్యలు తీసుకున్నాం'' అని వివరించారు. గత ఏడాది అక్టోబరులో హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌పై మెరుపుదాడి చేశారు. ఈక్రమంలోనే దాదాపు 250 మందిని కిడ్నాప్ చేసి గాజాకు తరలించారు. నవంబరులో ఇరుపక్షాల నడుమ కాల్పుల విరమణ సమయంలో కొంతమందిని విడిచిపెట్టారు. ఇంకా 120 మంది హమాస్ చెరలో ఉన్నారని ఇజ్రాయెల్ చెబుతోంది. వారిని గాజాలోని జనసమ్మర్థ ప్రదేశాలు, సొరంగాల్లో ఉంచినట్లు సమాచారం. దీంతో.. వారిని కాపాడటం టెల్అవీవ్‌కు సవాల్‌గా మారుతోంది. ఫిబ్రవరిలోనూ ఇదే తరహా ఓ ఆపరేషన్ నిర్వహించి, ఇద్దరు బందీలను కాపాడగా.. ఈ క్రమంలో 74 మంది పాలస్తీనీయన్లు మృతి చెందారు.

## జమ్ము కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కసరత్తు

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని ఈసీ కసరత్తు సాగిస్తోంది. ఆగస్ట్ ద్వితీయార్థంలోగా ఎన్నికలను పూర్తి చేయాలని ఈసీ యోచిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో పెద్దసంఖ్యలో ప్రజలు పోలింగ్ ప్రక్రియలో పాల్గొనడం సానుకూల సంకేతంగా ఈసీ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేసే చర్యల్లో భాగంగా ఈసీ పలు నిర్ణయాలు తీసుకుంటోంది. గుర్తింపు పొందని నమోదిత పార్టీలను వారు ఎంచుకునే ఎన్నికల చిహ్నాల కోసం దరఖాస్తు చేయాలని ఈసీ ఆహ్వానించింది. ఈ పార్టీలు ఉమ్మడి ఎన్నికల గుర్తుపై తమ అభ్యర్థులను బరిలో దింపేందుకు వెసులుబాటు కల్పించేలా ఈ చర్యలు చేపట్టింది.

మరోవైపు ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికల్లో జమ్ము కశ్మీర్‌లో 58.58 శాతం పోలింగ్ నమోదు కావడం పట్ల ఈసీ సంతృప్తి వ్యక్తం చేస్తోంది. గత మూడు, నాలుగు దశాబ్దాల్లో కశ్మీర్‌లో ఈ ఎన్నికలు ప్రశాంతంగా సాగడం కూడా అసెంబ్లీ ఎన్నికల కసరత్తును వేగవంతం చేసేందుకు ఈసీ సానుకూల చర్యలు చేపడుతోంది. ఇక జమ్ము కశ్మీర్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలను నిర్వహిస్తామని ఇటీవల ఈసీ స్పష్టం చేసింది.

# జమ్మూ కశ్మీర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు

### యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సుపై దాడి ■ దాడిలో 10 మంది మరణించినట్లు సమాచారం

ముందడుగు జాతీయం:

జమ్మూ కశ్మీర్‌లోని రియాసి జిల్లాలోని రాన్సు ప్రాంతంలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సుపై ఉగ్రవాదులు జరిపిన దాడిలో కనీసం 10 మంది మరణించినట్లు పోలీసులు తెలిపారు. 33 మంది గాయపడ్డారు. కత్రా నుంచి శివ్ ఖోరీ మందిరానికి ప్రయాణికులను తీసుకెళ్తున్న వాహనంపై అనుమానిత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ క్రమంలోనే డ్రైవర్ బస్సుపై నియంత్రణ కోల్పోవడంతో బస్సు లోయలో పడింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, భద్రతా బలగాలు అక్కడకి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులోని ప్రయాణికులు స్థానికులు కాదని.. వారి గుర్తింపు ఇంకా నిర్ధారించలేదని రియాసి సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ఎస్‌పి) మోహిత శర్మ చెప్పారు. ''శివ్ ఖోరీ నుండి కత్రాకు వెళ్తున్న ప్రయాణీకుల బస్సుపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారని ప్రాథమిక నివేదికలు సూచిస్తున్నాయి. కాల్పుల కారణంగా బస్సు డ్రైవర్ బస్సు బ్యాలెన్స్ కోల్పోవడంతో బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ సంఘటనలో 33 మంది గాయపడ్డారు. రెస్క్యూ ఆపరేషన్ జరిగింది. పూర్తయింది'' అని ఆమె తెలిపారు. ఉగ్రవాదుల కోసం



భద్రత బలగాలు గాలింపు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తును కూడా ప్రారంభించారు. ఉగ్రవాదులు రాజౌరి, పూంచ్, రియాసి ఎగువ ప్రాంతాల్లో దాగి ఉన్నారని భావిస్తున్నారు.

ముందడుగు
సోమవారం, 10-6-2024, హైదరాబాద్

# ముగిసిన అక్షర యోధుడి అంత్యక్రియలు

- రామోజీ గ్రూపు కార్యాలయాల మీదుగా అంతిమయాత్ర
- స్మృతి కట్టడం వద్దే అంతిమ సంస్కారాలు

**ముందడుగు హైదరాబాద్:**



అక్షర యోధుడు, రామోజీ గ్రూపు సంస్థల ఛైర్మన్ రామోజీరావు అంతిమయాత్ర ముగిసింది. రామోజీ ఫిల్మ్‌సిటీలోని నివాసం నుంచి ప్రారంభమైన యాత్ర ఆయన ముందే సిద్ధం చేసుకున్న స్మారక కట్టడం వరకు కొనసాగింది. అక్షర యోధుడికి కడసారి వీడ్కోలు పలికేందుకు వివిధ పార్టీలకు చెందిన నేతలు, రామోజీ గ్రూపు సంస్థల ఉద్యోగులు, ప్రజలు తరలివచ్చారు. రామోజీరావు పార్థివదేహం వద్ద కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఫిల్మ్‌సిటీలోని రామోజీ గ్రూపు కార్యాలయాల మీదుగా స్మారక కట్టడం వరకు అంతిమయాత్ర సాగింది. అంతిమయాత్ర వాహనంపై కుమారుడు, ఈనాడు ఎండీ సీహెచ్ కిరణ్, కోడళ్లు శైలజా కిరణ్, విజయేశ్వరి, మనవరాళ్లు సహరి, బృహతి, దివిజ, కీర్తి సోహన, మనవడు సుజయ్, కుటుంబసభ్యులు ఉన్నారు. వీరితో పాటు సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుజనా చౌదరి తదితరులు వాహనంపై ఉన్నారు. రామోజీరావు తన స్మారక కట్టడాన్ని ముందే సిద్ధం చేసుకున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని విశాలమైన ప్రాంతంలో ఆయన నిర్మాణం చేయించుకున్న ఆ స్మృతి కట్టడం వద్దే ఇప్పుడు అంతిమ సంస్కారాలు జరగనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియల జరగనున్నాయి.

# 11వ తరగతి ఫెయిల్.. ఇప్పుడు డిప్యూటీ కలెక్టర్

- ఎంపీపీఎస్సీ పరీక్షలో ఆమె ఆరో ర్యాంక్
- చిన్న వయస్సులోనే పెళ్లి ఐనా లక్ష్యం సాధించింది

**ముందడుగు మధ్యప్రదేశ్:**



మధ్యప్రదేశ్ కు చెందిన ప్రియాల్ యాదవ్ ఇండోర్ డిప్యూటీ కలెక్టర్ గా నియమితులయ్యారు. ఇటీవల విడుదలైన మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎంపీపీఎస్సీ) పరీక్షలో ఆమె ఆరో ర్యాంక్ సాధించారు. రైతు బిడ్డ అయిన ఈమె పదో తరగతి వరకు టాపర్ గా ఉన్నారు. అయితే 11వ తరగతిలో ఫెయిల్ అయ్యారు. ఫిజిక్స్ లో తాను ఫెయిల్ అయినట్లుగా ఆమె చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు అదే తన తొలి, చివరి ఫెయిల్యూర్ అని తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తూనే యుపీఎస్సీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నట్లుగా ఆమె చెప్పుకొచ్చారు.

నేను గ్రామీణ ప్రాంతం నుండి వచ్చాను, అక్కడ అమ్మాయిలు చిన్న వయస్సులోనే పెళ్లి చేసుకుంటారు, కానీ మా తల్లిదండ్రులు నన్ను పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేయలేదు. నా చదువును కొనసాగించడానికి నాకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. కరోనా కాలంలో చదువుకోవడం చాలా కష్టంగా మారింది, అయితే నేను ధైర్యం కోల్పోలేదని ఇంటర్నెట్‌ద్వారా చదువుతూనే ఉన్నాను అని ప్రియాల్ చెప్పింది. రోజూ 12 నుంచి 14 గంటలు చదువుకునేదని ప్రియాల్ చెప్పింది .

ప్రియాల్ 2019లో ఎంపీపీఎస్సీ పరీక్షలో 19వ ర్యాంక్ సాధించి జిల్లా రిజిస్ట్రార్ ఉద్యోగానికి ఎంపికైంది. 2020లో ఆమె తదుపరి ప్రయత్నంలో 34వ ర్యాంకు సాధించి సహకార శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంపికైంది. ఇప్పుడు 2021 పరీక్షలో ప్రియల్ యాదవ్ 1500కి 910.25 మార్కులు సాధించి టాప్ 10లో చేరి డిప్యూటీ కలెక్టర్ గా నియమితులైంది.

## ఆరుగురు మాజీ సీఎంలు..
# ఇప్పుడు కేంద్రమంత్రులు

మోడీ కేబినెట్‌లో కొలువుతీరారు


**ముందడుగు జాతీయం:**



లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి గెలిచిన ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రధానిగా నరేంద్రమోడీ మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు. ఎన్డీయేలోని మిత్ర పక్షాలకు 11 మందికి మంత్రి పదవులు దక్కాయి. మంత్రి మండలిలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం లభించే విధంగా ఓబీసీ నుంచి 27 మంది, షెడ్యూల్డ్ కులాల నుంచి 10 మంది, షెడ్యూల్డ్ తెగల నుంచి ఐదుగురు, మైనారిటీల నుంచి ఐదుగురుకి మంత్రి పదవులు దక్కాయి. ప్రస్తుతం మోడీ కేబినెట్‌లో ఆరుగురు మాజీ ముఖ్యమంత్రులు ఉన్నారు. మూడు సార్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్, హర్యానా మాజీ సీఎం మనోహర్ లాల్ కట్టర్, యూపీ మాజీ సీఎం రాజ్‌నాథ్ సింగ్, అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్, బీహార్ మాజీ సీఎం జీతన్ రామ్ మాంఝీ, కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి ఉన్నారు. ప్రధాని నరేంద్రమోడీ కూడా గతంలో గుజరాత్ సీఎంగా పనిచేయడం గమనార్హం. బీజేపీ నుంచి అమిత్ షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, ఎస్ జైశంకర్, పీయూష్ గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, ధర్మేంద్ర ప్రధాన్, భూపేందర్ యాదవ్, అశ్విని వైష్ణవ్, ప్రహ్లాద్ సింగ్, మరియు ప్రహ్లాద్ జోషి ఉన్నారు.

# వికారాబాద్ అడవి నౌకాదళానికి

**ముందడుగు జాతీయం:**



వికారాబాద్ అడవిలో భారత నౌకాదళం దేశంలోనే రెండో వీఎల్‌ఎఫ్ (వెరీ లో ఫ్రీక్వెన్సీ) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నది. పూడూరు మండలంలో ఏర్పాటు చేయనున్న ఈ స్టేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం వికారాబాద్ జిల్లా దామగుండం రక్షిత అటవీ ప్రాంతంలో 2,901 ఎకరాల అటవీభూమిని నేవీకి కేటాయించింది. తాజాగా ఆ భూమిని నౌకాదళం తమ అధీనంలోకి తీసుకున్నది. ఈ ప్రాంతం చుట్టూ సరిహద్దులు ఏర్పాటుచేసే ప్రక్రియను ప్రారంభించింది. 2027 చివరి నాటికి వీఎల్‌ఎఫ్ నిర్మించాలన్నది లక్ష్యం. వీఎల్‌ఎఫ్ స్టేషన్ కోసం తీసుకున్న అటవీభూముల చుట్టూ 27 కిలోమీటర్ల మేర నౌకాదళం నూతన రహదారిని నిర్మించనున్నట్టు సమాచారం. దామగుండం రిజర్వ్ ఫారెస్టు మధ్యలోంచి ప్రస్తుతం రోడ్డు సౌకర్యం ఉన్నది. వీఎల్‌ఎఫ్ స్టేషన్ నిర్మాణం నేపథ్యంలో భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకల విషయంలో మార్పులు చేయనున్నట్టు తెలిసింది. దామగుండం రక్షిత అటవీ ప్రాంతంలో భారీ సంఖ్యలో వన్యప్రాణులు ఉన్నాయి. ఈ అడవిలో 700 వరకు జింకలు ఉన్నట్టు అటవీ శాఖ అంచనా వేస్తున్నది. వీటితో పాటు అడవి పందులు, కుందేళ్లు వంటివి కూడా ఉన్నాయి. ఇన్నాళ్లు అటవీశాఖ సంరక్షణలో ఉన్న ఈ ప్రాంతం ఇప్పుడు నౌకాదళం ఆధీనంలోకి వెళ్లింది. దీంతో వన్యప్రాణుల సంరక్షణ అనేది కీలకంగా మారింది. వికారాబాద్ అడవిలో వీఎల్‌ఎఫ్ సెంటర్ ఏర్పాటుకు భూమిని కేటాయించడాన్ని నిరసిస్తూ పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళలు చేసినప్పటికీ, ఈ ప్రక్రియ ముందుకే సాగుతుండటం గమనార్హం.

ముందడుగు
సోమవారం, 10-6-2024, హైదరాబాద్

# ఐఏఎస్ అధికారికి ఇన్ని సౌకర్యాలు

■ జీతంతో పాటు అదనంగా ఈ సదుపాయాలు

■ బేసిక్ శాలరీ నెలకు రూ.56,000

**ముందడుగు ప్రత్యేకం:**

దేశంలో అత్యంత గౌరవప్రదమైన ఉద్యోగాలలో ఐఏఎస్ ఆఫీసర్ ఒకటి. దేశానికి సేవ చేసే అవకాశంతో పాటు అధిక వేతనం, బెనిఫిట్స్ అందుతాయి. చాలా మంది ఈ పోస్టుల కోసం పోటీ పడుతుంటారు. మరి, ఐఏఎస్ ఆఫీసర్లకు బేసిక్ శాలరీ ఎంత ఉంటుంది? నెలకు ఎంత మొత్తం చేతికి అందుతుందనే ప్రశ్నలు చాలా మందికి ఎదురవుతాయి. ఆ వివరాలు తెలుసుకుందాం. ఐఏఎస్ ఆఫీసర్ల ఎంపిక ప్రక్రియను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చూసుకుంటుంది. దీంతో పాటు 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం వీరి శాలరీని యూపీఎస్సీ నిర్ణయిస్తుంది. అయితే వివిధ గ్రేడ్లు, పోస్టుల స్థాయిని బట్టి ఐఏఎస్ పే స్కేల్ ఆధారపడి ఉంటుంది.

### నెల జీతం ఎంత?

ఐఏఎస్ ఆఫీసర్ స్టార్టింగ్ బేసిక్ శాలరీ నెలకు రూ.56,000 ఉంటుంది. గరిష్ఠంగా రూ.2,50,000 అందుతుంది. పే లెవెల్స్ ప్రకారం ఈ బేసిక్ శాలరీని ఫైనల్ చేస్తారు. పే లెవెల్ 10 కింద రూ.56 వేలు ఉండగా, పే లెవెల్ 18లో రూ.2,50,000 ఉంటుంది. కేంద్ర ప్రభుత్వంలోని సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఐఏఎస్‌ల శాలరీలను ఫిక్స్ చేస్తుంది.

### డియర్‌నెస్ అలవెన్స్(DA)

ఐఏఎస్ ఆఫీసర్ శాలరీలో డియర్‌నెస్ అలవెన్స్ ఉంటుంది. ప్రభుత్వం డీఏని పెంచినప్పుడు వీరి శాలరీ కూడా పెరుగుతుంది. ఐఏఎస్‌ల బేసిక్ పేలో డీఏ ఇప్పటివరకు 103 శాతం పెరిగింది.

### హౌస్ రెంట్ అలవెన్స్(HRA)

పట్టణాలను బట్టి ఐఏఎస్ ఆఫీసర్లకు హౌస్ రెంట్ అలవెన్స్ అందుతుంది. పోస్ట్ అయిన పట్టణం ఆధారంగా ఈ అలవెన్స్ ఇస్తారు. బేసిక్ పేలో 8 నుంచి 24 శాతం వరకు హౌస్ రెంట్ అలవెన్స్ ఉంటుంది.

### మెడికల్ అలవెన్స్

మెడికల్ ట్రీట్‌మెంట్‌కి అయ్యే ఖర్చును కూడా ప్రభుత్వం నుంచి వీరు పొందవచ్చు.

### లీవ్ ట్రావెల్ కన్సెషన్(LTC)

ఐఏఎస్‌ల పదవీ కాలంలో ఇండియాలో ఇతర ప్రదేశాలను చూడ్డానికి వెళ్లవచ్చు. ఎల్‌టీసీ కింద ఇందుకు సంబంధించిన మొత్తం అందుతుంది.

### ప్రభుత్వ వాహనం

ఐఏఎస్ అధికారికి వ్యక్తిగత, ఆఫీస్ పనుల కోసం ఓ వాహనాన్నికేటాయిస్తారు. దీనికి ఓ డ్రైవర్‌ను నియమిస్తారు.




### పెన్షన్

రిటైర్మెంట్ అయ్యే సమయంలో వచ్చే శాలరీని బట్టి పెన్షన్ ఇస్తారు. ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్, ట్రావెల్ ఖర్చులు, మొబైల్ బిల్స్ వంటివి అందుతాయి.

### శాలరీ విశ్లేషణ

ఒక ఎంట్రీ లెవెల్ ఐఏఎస్ ఆఫీసర్‌కి రూ.56,100 బేసిక్ పే లభిస్తుంది. దీంతో పాటు డీఏ రూ.21,318 అందుతుంది. హెచ్‌ఆర్‌ఏ రూ.13,464, ట్రావెల్ అలవెన్స్ రూ.3,600 కలపగా మొత్తం నెలకు రూ.94,482 జీతం అకౌంట్‌లో పడుతుంది.

### గ్రేడ్ పే

ఐఏఎస్ ఆఫీసర్లకు పోస్టుల స్థాయి, గ్రేడ్ల ఆధారంగా శాలరీలు ఉంటాయి. పని చేసిన సంవత్సరాలను బట్టి ఆఫీసర్లకు ఈ గ్రేడ్లు కేటాయిస్తారు. అనుభవం పెరిగిన కొద్దీ పర్ఫార్మెన్స్ పరిగణనలోకి తీసుకుని గ్రేడ్లలో ప్రమోషన్ కల్పిస్తారు. ఐఏఎస్ గ్రేడ్ పేలో జూనియర్ స్కేల్, సీనియర్ టైమ్ స్కేట్, జూనియర్ అడ్మినిస్ట్రేవ్ స్కేల్ ఉంటాయి. జూనియర్ స్కేల్‌లో ఎంట్రీ లెవెల్ ఆఫీసర్లు ఉంటారు. వీరికి గ్రేడ్ పే రూ.16,500 దక్కుతుంది. పే స్కేల్ రూ.50 వేల నుంచి రూ.1,50,000 మధ్యలో ఉంటుంది. ఇక, ఐదేళ్ల అనుభవం ఉన్న వారికి సీనియర్ టైమ్ స్కేల్ గ్రేడ్ దక్కుతుంది. దీని కింద రూ.20 వేల గ్రేడ్ పే లభిస్తుంది. రూ.50,000 రూ.1,50,001 మధ్య పే స్కేల్ ఉంటుంది. జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ స్కేల్‌లో గ్రేడ్ పే రూ.23,000 లభిస్తుంది. దీంతో పాటు పే స్కేల్ రూ.50,000రూ.1,50,002 మధ్య ఉంటుంది. తొమ్మిదేళ్ల అనుభవం దీనికి ఉండాలి.

### పోస్టుల వారీగా

పోస్టుల వారీగా చూసుకుంటే క్యాబినెట్ సెక్రటరీకి అత్యధిక శాలరీ ఉంటుంది. నెలకు రూ.2,50,000 బేసిక్ పే లభిస్తుంది. ఇక అత్యల్పంగా సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్, అసిస్టెంట్ సెక్రటరీ, అండర్‌సెక్రటరీ పోస్టులకు రూ.56,100 బేసిక్ పే ఉంటుంది. రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి రూ.2,25,000 బేసిక్ శాలరీ దక్కుతుంది. ఈ శాలరీ పొందాలంటే దాదాపు 3437 ఏళ్ల అనుభవం పొంది ఉండాలి.



# ప్రతి ఇంట్లో ఈ పుస్తకం ఉండాలి

■ చేత(తు)ల్లో ఆరోగ్యం పుస్తకం ఆవిష్కరణ

■ పలువురు ప్రముఖులు హాజరు

**హైదరాబాద్:**

"చేత(తు)ల్లో ఆరోగ్యం" అనే పుస్తకం ఎంతో విలువైన సమాచారంతో సమాజంలో ప్రతి ఒక్కరికి ఉపయోగపడేలా ఉందని నిజాం ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ చే మాజీ డైరెక్టర్ డా రాజా రెడ్డి అన్నారు. అదివారం నగరంలోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన ముఖ్య అతిదిగా హాజరై పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ జీవిత కాలం పెరుగుతున్న క్రమంలో, ఎదురవుతున్న అనేక దీర్ఘ కాలిక జబ్బుల గురించిన అవగాహన ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, సామాన్యులకు అర్ధం అయ్యే సరళమైన తెలుగు భాషలో ఇలాంటి పుస్తకాలు లేవు. ఈ పుస్తకం ప్రతి ఒక్కరు తమ ఇంట్లో



ఉంచుకోవాలని కోరారు. మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డా. రమణి మాట్లాడుతూ ఈ పుస్తకం ఇంట్లో ఈ పుస్తకం ఉంటే డాక్టర్ ఉన్నట్టేనని ప్రతి ఒక్కరూ చదవవలసిన పుస్తకం చదవాలని పేర్కొన్నారు. తెలంగాణ ఆయుష్ మాజీ అదనపు సంచాలకులు డా విజయ లక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యం గురించి ఉండే అనేక సందేహాలకు, వైద్యులు అందించవలసిన సలహాలు ఇందులో ఉన్నాయని అన్నారు. పుస్తక రచయిత డా ప్రతిబా లక్ష్మి మాట్లాడుతూ.. ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవడం, మరియు మన ఆరోగ్యం యొక్క బాధ్యత మనమే తీసుకోవడం వలన మన చేతల్లోనే (మన చేతుల్లోనే) మన ఆరోగ్యం ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ గాంధీ, ఉస్మానియా హాస్పిటల్ కు చెందిన డాక్టర్లు, మరియు దాదాపు వంద మంది అరోగ్యాభిలాషులు పాల్గొన్నారు.

# అనాథలు, నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం

**ముందడుగు హైదరాబాద్:**

నగరంలో ఫుట్ పాతుల మీదనే జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారిని గుర్తించి ఆహారాన్ని అందించారు. వర్షాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వివిధ రోగాల బారిన పడుతున్నారు. ఈ అభాగ్యుల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోని మొబైల్ వైద్యశాలను ఏర్పాటు చేసి వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ 254వ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని,స్ సభ్యులు కీర్తి, మానస, చిన్నారి రోషిణి, అఖిల్, ఇఫ్రాన్, హరీష్‌కుమార్, శుభం, నరేష్ పాల్గొన్నారు.




# గేమ్‌ఛేంజర్ అప్పన్న



'గేమ్‌ఛేంజర్' సినిమాలో రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఆయన తండ్రీకొడుకులుగా నటిస్తున్నట్టు గతంలోనే వార్తలొచ్చాయి. కొడుకు పాత్ర పేరు రామ్‌నందన్ అని కూడా రివీల్ అయ్యింది. తాజాగా తండ్రి పాత్ర పేరు 'అప్పన్న' అని తెలుస్తున్నది. ఈ పాత్ర ఫ్లాష్‌బ్యాక్‌లో వస్తుందని సమాచారం. అప్పన్నగా రామ్‌చరణ్ అహార్యం, అభినయం కొత్తగా ఉంటుందట. ఈ కేరక్టర్‌కి సంబంధించిన ఫొటోలు కూడా గతంలో లీక్ అయ్యాయి. మరో విశేషం ఏంటంటే.. ఈ పాత్రకు నత్తి కూడా ఉంటుందట. ఈ సమస్యే కథలో కీలకంగా ఉంటుందట. తండ్రి ఆశయాన్ని కొడుకు ఎలా నిజం చేశాడనేదే ఈ సినిమా ప్రధాన ఇతివృత్తమని తెలుస్తున్నది. ప్రస్తుతం షూటింగ్ రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో జరుగుతున్నది. కీలకమైన ఈ షెడ్యూల్‌తో సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుందట. శంకర్ దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మిస్తున్న ఈ చిత్రంలో అంజలి, కైరా అడ్వానీ కథానాయికలు. శ్రీకాంత్, ఎస్‌జే సూర్య, సునీల్ కీలక పాత్రధారులు. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే.

## ఒక ఆశ మొదలయ్యేది ఆమెతోనే..



'కల్కి 2898' తాజా అప్‌డేట్‌లు ఒక్కొక్కటీ విడుదలవుతుంటే.. సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరిగిపోతూ ఉన్నాయి. ఇప్పటికే ఇండియన్ సినిమా దశను, దిశను మార్చే సినిమాగా 'కల్కి 2898' నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభాస్, అమితాబ్, కమల్‌హాసన్ పోస్టర్లు ఇప్పటికే విడుదలై అభిమానుల్లో ఆసక్తిని రెట్టింపు చేశాయి. రీసెంట్‌గా ఇందులో ప్రభాస్ నడిపే కారు 'బుజ్జి'ని కూడా ఓ గ్రాండ్ ఈవెంట్‌ని నిర్వహించి మరీ మేకర్స్ రివీల్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా దీపికాపదుకోన్ తాలూకా పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. దీపిక ఎమోషనల్‌గా కనిపిస్తున్న ఈ పోస్టర్‌ని ఎక్స్‌లో పోస్ట్ చేసి, 'ఒక ఆశ మొదలయ్యేది ఆమెతోనే' అంటూ ఓ క్యాప్షన్‌ని పొందుపరిచారు. దీనికితోడు ఈ స్టిల్ నేపథ్యం అంతా విజువల్‌గా గ్రాండ్ ట్రీట్ ఇచ్చేలా కనిపిస్తున్నది. దీంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయని చెప్పక తప్పదు. నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రానికి సంగీతం: సంతోశ్ నారాయణన్. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది.



## లొకేషన్‌లో ఆయన కొత్తగా కనిపిస్తున్నారు

దాదాపుగా పదేళ్ల క్రితం మలయాళంలో 'పట్టం పోలే' సినిమాతో హీరోయిన్ అయ్యింది మాళవిక మోహనన్. ఆ తర్వాత తమిళంలో రజనీకాంత్‌తో 'పేట', విజయ్‌తో 'మాస్టర్'. ధనుష్‌తో 'మారన్' సినిమాల్లో నటించింది. హిందీలో కూడా ఓ సినిమా చేసింది. కానీ.. తెలుగులో మాత్రం సినిమా చేయలేదు. తాజాగా ప్రభాస్ 'రాజాసాబ్'తో తెలుగులో ఛాన్స్ కొట్టేసింది. ఇటీవల చెన్నయ్‌లో జరిగిన ఓ ప్రైవేటు ఈవెంట్‌లో తన తాజా తెలుగు సినిమా గురించి మాట్లాడింది మాళవిక 'నేను సౌత్‌లో అన్ని భాషల్లో చేశాను.. తెలుగులో తప్ప. మంచి పాత్ర దొరికితే తెలుగులో కూడా చేయాలనే కోరిక బలంగా ఉండేది. టాలీవుడ్ ఆఫర్ కోసం ఆశగా ఎదురు చూశా. ఏకంగా పాన్‌వరల్డ్ స్టార్ ప్రభాస్‌తో చేసే ఛాన్సే వచ్చేసింది. 'రాజా సాబ్' ఆఫర్ నాదగ్గరకు వచ్చినప్పుడు నమ్మలేకపోయా. ఇప్పటికీ ఇది కలగానే అనిపిస్తోంది. 'ఈ సినిమాతో నీ స్థాయి పెరిగింది' అని పలువురు అంటుంటే చాలా ఆనందంగా ఉంది. 'రాజా సాబ్' ఓ భిన్నమైన సినిమా. ప్రభాస్ నుంచి ఇలాంటి కథను ఎవరూ ఊహించరు. లొకేషన్‌లో ఆయన కొత్తగా కనిపిస్తున్నారు. మంచి పాత్ర ఇచ్చి ప్రోత్సహించిన దర్శకుడు మారుతిగారికి థ్యాంక్స్' అని తెలిపింది మాళవిక మోహనన్.